# సూర్యసూక్తము

(ఋషి - శ్యావాశ్వ ఆత్రేయ, దేవత - సవిత, ఛందస్సు - జగతి, 1 అనుష్టుప్)

**తత్సవితుర్వృణీమహే వయం దేవస్య భోజనమ్ ।**
**శ్రేష్ఠం సర్వధాతమం తురం భగస్య ధీమహి ॥ 1॥**

మేము సవితా దేవత యొక్క ప్రసిద్ధమైన, అనుభవించటానికి యోగ్యమైన ఐశ్వర్యమును, యాచిస్తున్నాము. ఆ భగదేవత యొక్క శ్రేష్ఠ, సర్వధారక, శత్రువినాశక, ఐశ్వర్యాన్ని కూడా ధారణ చేయుదుము గాక!

**అస్య హి స్వయశస్తరం సవితుః కచ్చన ప్రియమ్ ।**
**న మినన్తి స్వరాజ్యమ్ ॥ 2 ॥**

తన యశస్సును విస్తృతము చేయు ఈ సవితాదేవత యొక్క అత్యంత ప్రియము మరియు ప్రకాశించే ఐశ్వర్యమును ఎవరూ నష్టము చేయలేరు.

**సహి రత్నాని దాశుషే సువాతి సవితా భగః ।**
**తం భాగం చిత్రమీమహే ॥ 3 ॥**

ఈ సవిత మరియు భగదేవత, హవిప్రదాత యజమానునకు ఉత్తమమైన వరణీయమైన రత్నాదులను ప్రదానము చేస్తారు. మేము కూడా ఆ దేవతల నుండి ఆ ఐశ్వర్యము యొక్క విలక్షణ భాగమును యాచన చేయుచున్నాము

అద్యా నో దేవ సవితః ప్రజావత్సావీః సౌభగమ్ ।
పరా దుఃష్వప్న్యం సువ ॥ 4॥

హే సవితాదేవతా! నేడు మీరు మాకు పుత్ర పౌత్ర సహితముగా పవిత్రమైన ఐశ్వర్యమును ప్రదానము చేయండి. దుస్వప్నములవంటి దరిద్రతను మా నుండి దూరము చేయి.

విశ్వాని దేవ సవితుర్దురితాని పరా సువ ॥
యద్భద్రం తన్న ఆ సువ ॥ 5 ॥

హే సవితాదేవత! మీరు మా సంపూర్ణ పాపమూలకమైన దుర్గుణాలను దూరము చేయండి. మాకు కళ్యాణకరమైన వాటికై మమ్ములను ప్రేరేపించండి.

అనాగసో అదితయే దేవస్య సవితుః సవే ।
విశ్వా వామాని ధీమహి ॥ 6 ॥

హే సవితాదేవతా! మీ యొక్క ఆజ్ఞానువర్తులమై మాతాఅదితి - (అఖండభూమి) కి మేము నిరపరాధులముగా ఉండాలి. మేము పరిపూర్ణ వాంఛిత ధనములను ధారణ చేయుదుము గాక!

ఆ విశ్వదేవం సత్పతిం సూక్తైరద్యా వృణీమహే ।
సత్యసవం సవితారమ్ ॥ 7॥

నేడు, సర్వదేవతాస్వరూపుడు, సత్యవ్రతుల పాలకడు, సత్యవ్రతుల రక్షకుడైన, సవితాదేవతను యజ్ఞములో సూక్తముల ద్వారా పిలుస్తున్నాము.

**య ఇమే ఉభే అహనీ పుర ఎత్యప్రయుచ్ఛన్ ।**
**స్వాధీర్దేవః సవితా ॥ 8 ॥**

పగలు రాత్రి యొక్క సంధి భాగములో, ఏ సవితా దేవత ఉత్తమ కర్మలు ఆచరిస్తూ గమనము చేస్తాడో, వారిని మేము ఉత్తమ స్తోత్రముల ద్వారా వరిస్తున్నాము.

**య ఇమా విశ్వా జాతాన్యాశ్రావయతి శ్లోకేన ।**
**ప్ర చ సువాతి సవితా ॥ 9 ॥**

ఏ సవితా దేవత సంపూర్ణ ప్రాణులను ఉత్తమ కర్మాచరణకు ప్రేరేపిస్తున్నారో మేము వారికి మా యశస్సును చెప్తున్నాము. మేము వారిని ఆవాహన చేస్తున్నాము.